

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు కొడంగల్‌లో అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ

**కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా విస్తరణలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకు నూతన అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,సీనియర్ నాయకులు ఎస్.సోమశేఖర్,పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము,అంబేద్కర్ యువజన సంఘంఅద్యక్షులుశ్రీనివాస్ తెలిపారు.అంబేద్కర్ నూతన విగ్రహ అవిష్కరణ కార యక్రమానికి అన్నిమండలాలతోపాటు అన్నిగ్రామాలకాంగ్రెస్‌పార్టీనాయకులు, అద్యక్షులు, ఉపాద్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దస్తప్ప, జూనియర్ కృష్ణంరాజు,అంజి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**ధారూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమవుతుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారంలో రూ.10 లక్షలు, స్టేషన్ ధారూర్ రూ.5 లక్షలు, రుద్రారంలో రూ.5 లక్షలు, ధారూర్ లో రూ.5 లక్షలు, అల్లీపూర్ రూ.5 లక్షలతో నూతనంగా వేసిన సిసి రోడ్డు ల ను ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్, దిశ కమిటి సభ్యులు వడ్ల నందు,సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ మండల అధ్యక్షులు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయిగౌడ్, సిహెచ్ వెంకటయ్య మాజీ సర్పంచ్లు బాబయ్య, శంకర్ నాయక్,పరమేశ్వర్,శీ నునాయక్, ఉలెందర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనిధి స్కాలర్‌షిప్ టెస్ట్‌పై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు, ఏఐసిటిఈ నిబంధనలకు విరుద్దంగా స్కాలర్‌షిప్ టెస్ట్ ఎస్‌యుసిఈటి-2025 నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీనిధి యూనివర్సిటీ ముందు ఆదివారం 20 కోట్ల స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహణపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టెస్టును నిలుపుదల చేయాలని, అక్రమంగా ఇంజనీరింగ్ కోర్సులకు లక్షల రుపాయల డొనేషన్లు వసూలు చేస్తున్న శ్రీనిధి యాజమాన్యంపై విచారణ జరిపి, క్రిమనల్ కేసులు నమోదు చేయాలని నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ 20 కోట్ల రుపాయల స్కాలర్‌షిప్ టెస్టు అంటూ అక్రమంగా సీఎస్‌ఈ, సీఎస్‌ఈ (ఎఐ/ఎంఎల్), సీఎస్‌ఈ డాట సైన్స్, సీఎస్‌ఈ సైబర్‌సెక్యూరిటీ, సీఎస్‌ఈ క్లౌడ్ ఈఆర్‌పి (ఎస్‌ఏపి) వివిధ కోర్సులకు టుస్లు నిర్వహిస్తున్నారని ఈటెస్టు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ 2005కు వ్యతిరేకమన్నారు. దనార్జనే ధ్యేయంగా ఉన్నత విద్యను మరింత వ్యాపారమయం చేస్తున్నారని శ్రీనిధి యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈపరీక్ష రయడానికి ప్రతి విద్యార్థి నుంచి వెయ్యి రుపాయలు రుసుముగా వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. అనుమతులు లేవని బోగస్ యూనివర్సిటీగా పేరు పొందిన శ్రీనిధి అనుమతులు ఉన్నాయంటూ వికృత వ్యాపాక కుయుక్తులతో మరోసారి మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సల్మాన్‌బేగ్, టి.సత్యప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు శేఖర్, వెంకటేశ్వర్, కళ్యాణ్, రాజు, మహేశ్, ప్రీతం, రాజేశ్, మహేందర్, వంశీ, అరుణ్, అవినాష్, ఎండి.అజీమ్ తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ రైల్వే బ్రిడ్జి పనుల పరిశీలన

**బిజెపి మేడ్చల్ ముున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్**



రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్

**మేడ్చల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ః మేడ్చల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జిని ఆదివారం మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల్లో భాగంగా అక్కడ కొనసాగుతున్న వర్షపు నీరు వెళ్లుటకు ఏర్పాటు చేస్తున్న ఔట్‌లెట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జి పనులు ఒక కొలిక్కి వచ్చినప్పటికి గిర్మాపూర్ వైపునకు గల రిటైనింగ్ వాల్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలని రైల్వే కాంటాక్టర్‌ను కోరారు

## మేడ్చల్‌లో బిజెపి బస్తీ చలో కార్యక్రమం

**అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యం**



**మేడ్చల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ః అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని బిజెపి నాయకులు అన్నారు. మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆద్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌లో బస్తి చలో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కిష్టాపూర్‌లోని బస్తీల్లో తిరిగి ప్రజలతో కలిసి మాట్లాడి వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమమే ద్యేయంగా కేంద్ర ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని, అదే విదంగా అభివృద్ధి పనులు ఏనాడు లేని విదంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని రంగాలుగా అభివృద్దిలో పయనిస్తున్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తల త్యాగం, సేవా భావంతో ప్రజల్లో బిజెపి విశ్వాసాన్ని సంపాదించిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌దాస్, శ్రీనివాస్ గౌడ్, హేమలతరెడ్డి, రాజు, అర్జున్, విక్రం, వంశీధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, వెంకటేష్, మధుసూధన్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, బాబురాజు, రతన్ రాథోడ్, సురేష్, శ్రవణ్ రాజు, కేశవరెడ్డి, అవినాష్, భరత్, సుజిత్ కుమార్ పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణకు కొత్త ప్రణాళిక



**కొత్తూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ చెరువులకు మహార్ధశ భూగర్భ జలాలను సంరక్షించేందుకు సెట్రి సంస్థ ప్రణాళిక. గొప్ప లక్ష్యంతో ముందుకు వస్తున్న సెట్రి సంస్థను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరెడ్డి చెరువు, గోదుమ కుంటల పునరుద్ధరణ పనులను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్,సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మన ప్రాంతం సముద్రమట్టానికి పైగా ఉండడం వల్ల భూగర్భజలాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఈసమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రణాళికలు రూపొందించింది. వాటిలో భాగంగా సెట్రీ సంస్థ అమెజాన్ సహకారంతో చెరువుల పునరుద్ధరణకు ముందుకొచ్చింది.ఇది ఎంతో అభినందనీయమైన విషయం అని తెలిపారు. సెట్రి సంస్థ చేపట్టిన పనుల ద్వారా చెరువుల్లో పైనుండి నీరు చేరే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, చెరువు ఆయకట్టలు ప్రకృతికంగా ప్రజలకు విశ్రాంతి కోసం అనుకూలంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. చెరువుల పునరుద్ధరణతో రైతులకు భూగర్భజలాల వినియోగం మరింతగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 13 వరిధాన్యం కొనుగోలు : అధికార యంత్రాంగం కసరత్తులు

**రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**
**జిల్లా సంబంధిత అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలి**



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం సేకరణకై సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న సంబంధిత అధికారులుఎన్నిక కావటంతో సన్మానించి అభినందించిన ట్రస్మా నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 13 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తులు చేస్తుంది. దీనికి సంబంధించి జిల్లా ఫౌరసరఫరాల మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారులతో, రైస్‌మిల్లుల యజమానులతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమీక్షించటం జరిగింది. అయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లుచేయాలని ఆయన సూచించటం జరిగింది. జిల్లాలో 2024-25సంవత్సరానికి యాసంగి పంటకు సంబంధించి ధాన్యం సేకరణపై ఏర్పాట్ల నిమిత్తం సంబంధిత అధికారులతో, రైస్‌మిల్లర్లతో చర్చించారు. జిల్లాలో 13చోట్ల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించటం జరిగింది. రైతులు వడ్లను అమ్ముకునే ముందుగా తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్లను తీసుకరావాలని ఆ రైతులను చైతన్యం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఇటీవలనే ఆదేశించటం జరిగింది. క్రమపద్దతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగ చూసుకోవాలని సూచించటం జరిగింది. అదే విధంగ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చె ధాన్యంను జిల్లాలో ఎట్టి పరిస్థితిలో కొనుగోలు జరగకుండ చూడాలని అన్నారు.

రైస్‌మిల్లుల యజమానులు సన్నవడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రత్తలు పాటించి ప్రత్యక్షంగా లాట్లు వేసి వేరుగా రిజిష్టర్లు పెట్టాలని, రైసుమిల్లుల వద్ద కూడ వాటిని దింపే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలన్నారు. రైతులు తమ ధాన్యంను అమ్మిన 48గంటల్లోనే నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమచేయటం జరుగుతుందని స్పష్టం చేయటం జరిగింది. జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, రైతులకు కేంద్రాల వద్ద ఇబ్బందులు ఏర్పడకుండ ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు అందరు కూడ సమిష్టిగా ఉంటూ జిల్లాకు, ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు విషయంలో మంచి పేరు వచ్చేలా తీసుకరావాల్సిన అవసరం ఉందని సూచించటం జరిగింది. ఇటీవలనే ధాన్యం సేకరణకై వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమీక్షించటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు కసరత్తులు చేపట్టారు.

## యాలాల మండలంలో భారీగా నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

**రూ 50 లక్షలు విలువ చేసే 22 క్వింటాళ్లు స్వాధీనం**
**-ఇద్దరు నిందితుల అరెస్ట్ ఒకరు పరార్**
**-రైతులు అప్రమత్తంగా ఉండాలి**
**-జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



నకిలీ పత్తి విత్తనాల స్వాధీనంపై మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

**యాలాల ఏప్రిల్ 12,ప్రభాతవార్త** : వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలోని బాగైపల్లి గ్రామంలో భారిగా నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ అన్వర్ పాషా,తాండూరు రూరల్ సిఐ.నగేష్‌లు సిబ్బందితో కలిసి సంయుక్తంగాదాడులు చేసి సుమారు రూ.50 లక్షలు విలువ చేసే 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వివరాలను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూరులో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు

.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్యజిల్లా కురచాల కోట మండలం అంగళ్ల గ్రామానికి చెందిన నన్నపనేని శివనాగేశ్వర్‌రావు,గుంటూరు జిల్లాకు చెందిన దాసరి శ్రీనివాస్‌రావు,మరో వ్యక్తితో కలిసి శనివారం ఉదయం యాలాల మండలం బాగైపల్లి గ్రామంలో ప్లాస్టిక్ సంచులను పట్టుకొని అనుమానస్పదంగా తిరుగుతున్నారు.

అప్పటికే వారు సుమారు రూ.50 లక్షలు విలువ చేసే 22 క్వింటాళ్లనకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు ఒక దగ్గర ఉంచారు.విషయం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు,తాండూరు రూరల్ పోలీసులు శనివారం ఉదయం మూకుమ్మడిగా దాడులు చేశారు.ఈ దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారయ్యాడు.

స్వాధీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాలను యాలాల వ్యవసాయ అధికారిణి స్వేతరాణి పరిశీలించారు.స్వాధీనం చేసుకున్న ఈ విత్తనాల ప్యాకెట్లను పరిశీలించగా వాటిపై ఎలాంటి లేబుల్స్,లాట్ నంబర్లు,బ్యాచ్ నంబర్లు,తయారీ మరియు ఎక్స్‌పైయిరీ తేలదీలు లేవు.దాంతో పాటు రవాణాకు సంబందించి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని ఎస్పీ వివరించారు.నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో విక్రయానికి తీసుకొచ్చినట్లు అంగీకరించారని ఎస్పీ తెలిపారు.స్వాధీనం చేసుకున్న నకిలీ విత్తనాలతో పాటు నిందితులను యాలాల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ మీడియాకు వివరించారు.తప్పించుకొని పారిపోయిన మరో నిందితుడు నారాయణరెడ్డిని త్వరలో పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.స్వాధీనం చేసుకున్న ఈ నకిలీ విత్తనాలతో సుమారు 22 వేల ఎకరాల్లోపత్తి పంట సాగు చేసుకునే ప్రమాదం తప్పిందని ఎస్పీ నారాయణరెడ్డి చెప్పారు.రైతులు నకిలీ విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.రానున్న సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులను మోసం చేసే నకిలీ విక్రయదారుల సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.రైతులు విత్తనాలను అన్ని రకాలుగా పరిశీలించిన తర్వాతే సాగు చేసుకోవాలని ఎస్పీ కోరారు .ఈకార్యక్రమంలో తాండూరు డిఎస్పీ బాలక్రిష్ణారెడ్డి, తాండూరు రూరల్ పోలీసులతో పాటు యాలా ఎస్ఐ గిరన్నలు ఉన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాల దృశ్యం

## ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా శ్రీకాంత్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బిర్రు అంజనేయులు**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని సంబంధిత పలువురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలో జిల్లా ట్రస్మా కమిటీ ఎన్నిక సందర్భంగ వారు సమావేశమై జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులుగా శ్రీకాంత్‌రెడ్డి (కాప్రా) మండలానికి చెందిన వారు కాగా, ప్రధాన కార్యదర్శిగా బిర్రు అంజనేయులు (కుత్బుల్లాపూర్) మండలానికి చెందిన వారు, కోశాధికారిగా గిరిబాబు (మేడ్చల్) మండలానికి చెందిన వారు ఎన్నికయ్యారు. దీనిలో రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేశ్, గోను హనుమంతరెడ్డి, రాంనర్సయ్య, నాయకులు గడ్డమీది బాల్‌రాజ్ పాల్గొని ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డిలు వ్యవరించారు. దీనిలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు సమావేశంలో పాల్గొని జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగ ఎన్నికైన నూతన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తామన్నారు. సమస్యలు ఎదురైనా వాటిని ఎదుర్కొనటానికి సంఘటితమై సమర్ధవంతంగ ఎదుర్కొనటానికి కృషి చేస్తామన్నారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు ఎన్నికైన వారిని పలువురు సభ్యులు అభినందించారు.

### సాయిగీతాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

**మేడ్చల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ః మేడ్చల్ మండలంలోని కండ్లకోయ శివారులో గల సాయిగీతాశ్రమంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్నినిర్వహించారు.రష్‌ఆస్పత్రి సహ కారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు వెయ్యి మంది వరకు రోగులు రాగ వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కాగా ప్రతి నెల పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు నవీన్‌రెడ్డి, రాజేష్, క్రాంతిరెడ్డి, రవి, ఆశ్రమ ప్రతినిధి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## 75 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.. ఎమ్మెల్యే**

**యాచారంఏప్రిల్13ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని మల్కిజ్ గూడా, నందివనపర్తి,ధర్మన్నగూడ గ్రామాలలో 75 లక్షల అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... 2019 సంవత్సరంలో ఓంకారేశ్వర్ ఆలయ పునర్నిర్మాణం కోసం రైతుల పక్షాన 8 లక్షల రూపాయలు దేవాదాయ శాఖకు చెల్లించడంతో 42 లక్షల నిధులు మంజూరైనట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఓంకారేశ్వరాలయ అభివృద్ధికి మరిన్ని నిధులు దేవాదాయ శాఖ నుంచి మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓంకారేశ్వరాలయంలో యాచారం మండల అధికారులతో ప్రజలతో కాసేపు ముఖాముఖిగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖలో యాచారం ఏఈ గా గత ఆరు నెలలుగా ఎవరు పనిచేయడం లేదని నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానికులు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలపై విద్యుత్ అధికారులు నిర్లక్షంగా ఉండరాదని వారికి సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్షం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం నంది వనపర్తి గ్రామంలోని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూత్ వ్యవస్థాపకులు స్వర్గీయ సంఘం విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంఘం సత్తయ్య ఆధ్వర్యంలో యూత్ ప్రారంభమై అంచలంచెలుగా అభివృద్ధి చెందిందని ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. విద్యావంతులు ఐక్యంగా ఉంటూ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. యూత్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి మరిన్ని నీధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని యువత ముందుండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సికింద్రాబాద్ హైటెక్ సిటీ కి మించిన సిటీ ఫ్యూచర్ సిటీ రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. హెచ్ఎండిఏ పరిధిలో తీసుకుంటూ జీవోను ఖరారు చేయడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని తపన ఉందన్నారు. హైదరాబాదుకు చుట్టుపక్కల అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందగా ఇబ్రహీంపట్నం మహేశ్వరం వెనకబడ్డాయి గనుక ఇక్కడ ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరుల వారికి నాలుగో నగరంగా అభివృద్ధి జరగనుంది ఇక్కడ అభివృద్ధి జరిగితే ప్రాంతంలో నిరుపేదలకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని బంగారు భవిష్యత్తు అవుతుందన్నారు. కార్యక్రమంలో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కొంగళ్ళ జోగి రెడ్డి, మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ కొంగరి యాదగిరి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, నెర్ర భాష, నెర్రె శ్రీశైలం, కాలే యాదయ్య, రవీందర్, నూక మహేందర్, అలెగ్జాండర్,ప్రశాంత్ కుమార్, ప్రభాకర్, లు పాల్గొన్నారు.



యాచారంలో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

